www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

కాలువ కప్పేసి...రహదారి నిర్మించి..!



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 213 | శుక్రవారం | 27- 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# రాజకీయ యవనికపై ఒక శకం ముగిసింది

## మార్గదర్శి అస్తమయం



- దేశాన్ని గట్టెక్కించిన ఆర్థికవేత్త మన్మోహన్
- భారత్‌ను గట్టెక్కించిన 'ఆర్థిక' బంధం
- వృద్ధాప్య సమస్యలతో మాజీ ప్రధాని తుదిశ్వాస
- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ సంతాపం
- దేశ నిజమైన వాస్తుశిల్పుల్లో ఒకరు : సీఎం రేవంత్ రెడ్డి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కుదేలైన భారత ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మంత్రిగా గాడిలో పెట్టిన సంస్కరణల రూపశిల్పి.. ప్రధానిగా ప్రగతిపథంలో పరుగులు తీయించిన ఆర్థికవేత్త ఇక లేరు!! మౌనమే భాషగా ఉంటూనే రెండు పర్యాయాలు.. దేశాన్ని సమర్థంగా పరిపాలించిన రాజనీతిజ్ఞుడు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గత కొన్ని నెలలుగా వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం సాయంత్రం తన నివాసంలో అపస్మారక స్థితికి చేరుకున్నారు. రాత్రి 8.06 గంటల సమయంలో కుటుంబసభ్యులు ఆయన్ను ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)కు తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు ఆయనను కాపాడడానికి ఎంతగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయిందని... రాత్రి 9:51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ఆస్పత్రి ఒక ప్రకటనలో వెల్లడించింది. మన్మోహన్‌సింగ్‌కు భార్య గురుచరణ్, ముగ్గురు కుమార్తెలు ఉపీందర్, అమృత్,

2




## హిమాచల్‌కు ఆరెంజ్ అలర్ట్..
## 226 రోడ్లు మూసివేత

తొలిఅడుగు డెస్క్ : చలి తీవ్రతకు ఉత్తర భారతం గజగజ వణికిపోతోంది. జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర

2

## రోదసిలో బ్రహ్మాండ సముద్రం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : విశ్వంలోని మారుమూల ప్రాంతంలో ఓ మహా బ్రహ్మాండ జలాశయాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. భూమి నుంచి 1,200 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న క్వాసర్(బ్లాక్ హెూల్స్ కలిగిన శక్తి ఉత్పత్తి కేంద్రం) చుట్టూ ఇది తిరుగుతున్నది. నేడు

2

## గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థుల పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు



తొలిఅడుగు, హైదరాబాద్ : గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై ఈరోజు (గురువారం) హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు

2

## పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందే..!



తొలిఅడుగు, అమరావతి : సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు ఇవాళ భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ భేటీ సమయంలో వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన ఓ ట్వీట్ ఇప్పుడు సంచలనంగా మారింది. 'పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందే..!' అంటూ ఆయన పెట్టిన పోస్టు వైరల్ అవుతోంది. పుష్ప-2 మూవీలో 'సోఫా' సీన్లు ఉంటాయన్న విషయం తెలిసిందే. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, అనుకూలంగా పనిచేసేవాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో పెద్ద మొత్తంలో డబ్బు ఉంచి లంచంగా ఇస్తుంటారు. ఇదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావిస్తూ.. 'సోఫా' పంపితేనే సినీ ఇండస్ట్రీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందంటూ వ్యాఖ్యానించారు. ఈ ట్వీట్ చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'పుష్ప వివాదానికి.. పుష్పరాజ్ తరహాలోనే పరిష్కారమా..?' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.


## పొగమంచు ఎఫెక్ట్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ లోని పలు ప్రాంతాల్లో గురువారం దట్టమైన పొగమంచు కమ్ముకుంది. దీంతో దేశవ్యాప్తంగా ఢిల్లీకి వచ్చే 18 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీకి వచ్చే ట్రైన్స్ ఆలస్యం

2

## పారిపోయిన చిరుత ఆందోళనలో ప్రజలు



తొలిఅడుగు డెస్క్ : మధ్యప్రదేశ్‌లోని షియోర్‌పూర్‌లో చిరుత సంచారం కలకలం రేపింది.

2

## హిజ్రాతో ప్రేమలో కుమారుడు

### హిజ్రాతో ప్రేమ వ్యవహారం.. అవమానం భరించలేక తల్లిదండ్రుల ఆత్మహత్య



తొలిఅడుగు, అమరావతి : ఏపీలోని నంద్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కన్నకొడుకు ఓ హిజ్రాతో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తుండడంతో మనస్తాపానికి గురై తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్నారు. నంద్యాలలోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన సుబ్బరాయుడు, సరస్వతి దంపతుల కుమారుడు సునీల్ బీటెక్ మొదటి సంవత్సరం ఫెయిలయి ఆటో డ్రైవర్లతో స్నేహమేర్పచుకుని హిజ్రాలతో కలసి తిరుగున్నాడు. ఈ క్రమంలో ఓ హిజ్రాతో కొనసాగిస్తున్న ప్రేమ వ్యవహారాన్ని

2

## తమిళనాడులో 56 శాతం పెరిగిన బాల్యవివాహాలు



2

# తమిళనాడులో 56 శాతం పెరిగిన బాల్యవివాహాలు



తొలిఅడుగు డెస్క్ ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు ఎన్ని అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నా ప్రజల్లో మార్పు రావడం లేదు. మూఢ నమ్మకాలకు, దురాశకు పోయి బాలికల బాల్యాన్ని ఛిద్రం చేసేస్తున్నారు. ఎదుటి వ్యక్తుల నుంచి వస్తున్న 'ఆశా'జనక మాటలు, తమ భారం తగ్గించుకుందామనే ఆలోచనతో చిన్నిపిల్లల్ని పెళ్లిపీటలెక్కిస్తున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఏకంగా 55.6 శాతం బాల్య వివాహాలు పెరగడమే ఇందుకు తార్కాణం. 2023లో 1,054 బాల్యవివాహాలు జరగ్గా, ఆ సంఖ్య ఈ ఏడాది నవంబరు నాటికి 1640కు పెరగడం పలువురిని ఆందోళనకు గురి చేస్తోంది. బాల్యవివాహాలపై ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు అక్కడకు చేరుకొని వాటిని అడ్డుకోవడం సహజం. అయితే గత రెండేళ్లలో తగ్గినట్లు తెలిసింది. 2022లో 3,609 ఫిర్యాదులు అందగా, 70.2 శాతం వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. ఫిర్యాదులు రావడం ఆలస్యమవుతుండడంతో పూర్తిస్థాయిలో వీటిని అడ్డుకొనేందుకు అవకాశాలు లేకుండాపోయాయని సమాచారం.

ఈరోడ్‌లో ఈ ఏడాది అధికంగా 150, తిరునల్వేలి జిల్లాలో 133 వివాహాలు జరిగాయి. అదే గత ఏడాది ఈ రెండు జిల్లాల్లో వరుసగా 62-40 చొప్పున వరుసగా బాల్యవివాహాలు నమోదు కాగా, ఈ ఏడాది రెండింతలు అధికమయ్యాయి. బాల్యవివాహాలు అధికంగా జరిగిన తొలి 10 జిల్లాల్లో 6 పశ్చిమ జిల్లాలున్నాయి. ఈరోడ్ మినహా కోవైలో 90, నామక్కల్‌లో 74, తిరుప్పూర్‌లో 66, ధర్మపురిలో 58, సేలం జిల్లాలో 51 బాల్యవివాహాలు జరిగాయి. తొలి పది జిల్లాల్లో నామక్కల్ జిల్లా ఉన్నా, 2022 నుంచి బాల్యవివాహాల సంఖ్య తగ్గుతుండడం గమనార్హం.

2024లో రాష్ట్రంలో నమోదైన బాల్యవివాహాల సంఖ్య 50 శాతానికి పైగా ఉంది. పెరంబలూరులో 94, దిండుగల్‌లో 77, తిరుపత్తూర్‌లో 66 చొప్పున తొలి పదిస్థానాల్లో నిలిచాయి. గత ఏడాదితో పోల్చితే, పెరంబలూరు, తిరుపత్తూర్, కోవై, ధర్మపురి, తిరుప్పూర్, నాగపట్టణం, అరియలూరు జిల్లాల్లో బాల్యవివాహాలు పెరిగాయి. అరియలూరులో రెండేళ్ల క్రితం రెండు బాల్య వివాహాలు మాత్రమే జరగ్గా, ఈ ఏడాది ఆ సంఖ్య 31కి చేరడం గమనార్హం.

బాల్యవివాహాలకు ఆర్థిక వెనుకబాటు, జాతిపరమైన నిర్బంధాలు, అవగాహన లేకపోవడం తదితరాలు ప్రధాన కారణమని సామాజికవేత్తలు చెబుతున్నారు. పాఠశాల విద్య మధ్యలోనే ఆపేసే విధానాన్ని అడ్డుకొనేలా, బాలికలను ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తూ 'పుదుమై పెన్' అనే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినా, బాల్యవివాహాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి వివాహాలతో బాలికలు పడే ఇబ్బంది, అనారోగ్యం తదితరాలపై మరింత అవగాహన కల్పించాల్సి ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థుల పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి
గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కాగా.. జీవో నెంబర్ 29తో పాటు పలు రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ గ్రూప్ - 1 అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. హైకోర్టులో తమ పిటిషన్లపై విచారణ జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థులు కోరారు. పరీక్షలను వాయిదా వేసే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దీంతో అభ్యర్థులు చివరి నిమిషంలో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఆఖరి నిమిషంలో పరీక్షలను వాయిదా వేయలేమని సుప్రీం కూడా తేల్చిచెప్పింది. హైకోర్టులో దీనిపై తేల్చుకోవాలని సూచించింది. ఆ తరువాత రేవంత్ సర్కార్ గ్రూప్-1 పరీక్షలను యదాదథంగా నిర్వహించింది. హైకోర్టులో గ్రూప్ - 1 అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చింది. హైకోర్టులోనూ అభ్యర్థులకు చుక్కెదురే అయ్యింది. పరీక్ష ఫలితాలను ఆపాలన్న అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పుతో గ్రూప్ - 1 ఫలితాలకు ఆటంకం తొలగినట్లైంది.

ఇదిలా ఉండగా... ముందుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రద్దు చేయాలంటూ అభ్యర్థులు హైకోర్టు సింగిల్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్‌ను సింగిల్ బెంచ్ కొట్టివేసింది. దీంతో రెండు రోజులకే సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ వేశారు. గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను డివిజన్ బెంచ్ కూడా కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో డివిజన్ బెంచ్ ఏకీభవించింది. దీంతో గ్రూప్ - 1 పరీక్షలకు అడ్డంకులు తొలగిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం పరీక్షలను నిర్వహించింది. ఈఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 పరీక్షల ఫలితాలను ఆపాలంటూ అభ్యర్థులు మరోసారి హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా వారికి నిరాశే ఎదురైంది. అభ్యర్థులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను ఈరోజు హైకోర్టు కొట్టివేసింది.

# హిజ్రాతో ప్రేమలో కుమారుడు..

మొదటిపేజీ తరువాయి
తెలుసుకున్న తల్లిదండ్రులు కుమారుడిని మందలించారు. విషయం తెలుసుకున్న హిజ్రాలు సుబ్బరాయుడు దంపతులు నడుపుతున్న దుకాణం వద్దకు వచ్చి అసభ్యకరంగా వ్యవహరించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం, కుమారుడు తన వైఖరిని మార్చుకోకపోవడంతో మనస్తాపానికి గురై తల్లిదండ్రులిద్దరూ పురుగు మందు తాగారు. స్థానికులు గమనించి వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ అసుపత్రిలో చేర్పించారు. అక్కడ వారి పరిస్థితి విషమంగా మారడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పారిపోయిన చిరుత ఆందోళనలో ప్రజలు

మొదటిపేజీ తరువాయి
స్థానిక కునో నేషనల్ పార్కు నుంచి పారిపోయిన చిరుత.. షియోర్‌పూర్ రహదారులపై స్వేచ్ఛగా సంచరిస్తోంది. రాత్రి పొద్దు పోయిన తర్వాత.. రహదారులపై సంచరిస్తున్న చిరుతను... అటుగా వెళ్తున్న వాహనదారుడు తన సెల్ ఫోన్‌లో వీడియో తీశారు. దీనిని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.

# రాజకీయ యవనికపై ఒక శకం ముగిసింది!

మొదటిపేజీ తరువాయి
దమన్ ఉన్నారు. మన్మోహన్‌ను ఆస్పత్రిలో చేర్పించారన్నవార్త తెలిసిన వెంటనే.. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఆ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ హుటాహుటిన ఎయిమ్స్‌కు చేరుకుని ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఇక.. కర్ణాటకలోని బెలగావీలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీలో పాల్గొన్న పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ.. మన్మోహన్ మరణవార్త తెలియగానే ఢిల్లీకి పయనమయ్యారు. ఆయన గౌరవార్థం.. పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సహా వచ్చే ఏడు రోజులపాటు నిర్వహించతలపెట్టిన అన్ని కార్యక్రమాలనూ రద్దు చేసుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. 2025 జనవరి 3న పార్టీ కార్యకలాపాలు మళ్లీ ప్రారంభమవుతాయని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. అప్పటిదాకా పార్టీ జెండాను అవనతం చేస్తామని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాగా.. మన్మోహన్ సింగ్ పార్థివ దేహాన్ని గురువారం రాత్రే ఎయిమ్స్ ఆస్పత్రి నుంచి ఆయన నివాసానికి తరలించారు. మన్మోహన్ మృతిపట్ల సంతాపం తెలిపిన ప్రధాని మోదీ.. ఆయనకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఆ ఏర్పాట్లపై చర్చించేందుకు కేంద్ర క్యాబినెట్ శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. కాగా.. ఆయన గౌరవార్థం కేంద్రం ఏడురోజులు జాతీయ సంతాపదినాలుగా ప్రకటించింది.

# హిమాచల్‌కు ఆరెంజ్ అలర్ట్..



మొదటిపేజీ తరువాయి
అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

# రోదసిలో బ్రహ్మాండ సముద్రం

మొదటిపేజీ తరువాయి
మనం చూస్తున్న కాంతి ప్రయాణం విశ్వం పుట్టిన తర్వాత కొద్ది కాలంలోనే ప్రారంభమైందని ఈ దూరాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఒక కాంతి సంవత్సరం అంటే దాదాపు ఆరు లక్షల కోట్ల మైళ్ల దూరం. నాసాకు చెందిన జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీ ఈ జలాశయాన్ని కనుగొంది. భూమిపై గల మహా సముద్రాల్లోని నీటి మొత్తం కన్నా ఈ మహా బ్రహ్మాండ జలాశయంలోని నీరు 140 లక్షల కోట్ల రెట్లు ఎక్కువ. ఈ జలాశయం ఓ సూపర్‌మాసివ్ బ్లాక్‌హోల్ వద్ద ఉంది. ఇది సూర్యుడి కన్నా 2,000 రెట్లు పెద్దదని పరిశోధకులు తెలిపారు. ఇక్కడి నుంచి 1,000 లక్షల సూర్యులతో సమానమైన శక్తి బయటకు వస్తున్నది. ఈ క్వాసర్ వద్ద ఇప్పటి వరకు మన విశ్వంలో గుర్తించనంత భారీ, సుదూర జలాశయం ఉంది. దీనిపై అధ్యయనం చేస్తున్న బృందాల్లో ఒకదానికి మట్ బ్రాడ్‌ఫోర్డ్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ క్వాసర్ చుట్టూ ఉన్న వాతావరణం చాలా ప్రత్యేకమైనదని ఆయన చెప్పారు. ఇది పెద్ద ఎత్తున నీటిని ఉత్పత్తి చేస్తున్నదన్నారు. ఈ క్వాసర్‌లో నీటి ఆవిరి వందల కాంతి సంవత్సరాల వరకు విస్తరించి ఉందన్నారు. విశ్వంలో అంతటా నీరు విస్తృతంగా ఉందని చెప్పడానికి ఇది మరో సంకేతమని తెలిపారు. క్వాసర్స్‌ను 50 ఏళ్ల క్రితం గుర్తించామని ఆయన తెలిపారు. క్వాసర్స్‌ను అధ్యయనం చేయడం వల్ల ఖగోళ శాస్త్రవేత్తలు విశ్వం ప్రారంభం గురించి తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని వెల్లడించారు. పాలపుంతలు, నక్షత్రాల పరిణామానికి రూపం ఇవ్వడంలో నీటి పాత్ర చాలా ముఖ్యమైనదని ఆయన వివరించారు.

# పొగమంచు ఎఫెక్ట్

అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి మళ్లీ ప్రయాణించే రైళ్లు కూడా ఆలస్యం కానున్నాయి. ప్రధానంగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో పొగమంచు తీవ్రంగా కనిపించింది. ఇది రైల్వే ప్రయాణాలను ప్రభావితం చేసింది. రైల్వే పట్టాలు కనబడకపోవడం, దృష్టి పరిమితి కారణంగా రైళ్ల వేగాన్ని తగ్గించడం వంటి సమస్యలకు దారి తీసింది. ఈ పొగమంచు కారణంగా అనేక రైళ్ల రాకపోకలు ఆలస్యం అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాధారణంగా డిసెంబర్ చివరి వారంలో పొగమంచు మరింత తీవ్రం అయ్యింది. కానీ ఈ రోజు అది మరింత వేగంగా విస్తరించింది. ఉదయం 5 గంటలకు పొగమంచు గరిష్ట స్థాయికి చేరుకుంది. దాంతో రైళ్ల రాకపోకలు, ప్రత్యేకంగా ఢిల్లీ, పట్నా, లక్నో, వర్ణాసి, అహ్మదాబాద్, ముంబై వంటి ప్రధాన నగరాలకు వెళ్లే ట్రైన్లు ఆలస్యం అయ్యాయి. భారీ పొగమంచు కారణంగా రైల్వే అధికారులు ట్రైన్ సర్వీసులను సురక్షితంగా నిర్వహించడానికి సిగ్నల్ వ్యవస్థను మరింత క్రమబద్ధీకరించాల్సి వస్తుంది. జాతీయ రైల్వే భద్రతా బృందాలు ఈ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. పలు రైళ్లను గడువు సమయం పెంచి, జాగ్రత్తగా నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికులు, ట్రైన్ ఆలస్యం గురించి ముందస్తు సమాచారం పొందటానికి రైల్వే అధికారిక వెబ్‌సైట్‌లు, ప్రత్యేక అప్లికేషన్లు, హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించాలని అధికారులు సూచించారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# కాలువ కప్పేసి...రహదారి నిర్మించి..!

- పరవాడ లో బరి తెగించిన అక్రమార్కులు
- పంచాయతీ కాలువ కప్పేసి తమ భూమి కి రహదారి నిర్మాణం
- ఒక ప్రజా ప్రతినిధి అండదండలు
- అక్రమార్కులు ను ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకుంటున్న వైనం...
- వార్త కథనాలు,ఫిర్యాదులుకు సైతం స్పందించని తీరు
- కళ్ళుండి కబోధుల్లా నటిస్తున్న అధికారులు
- అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి...



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 26 : మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలో రియల్ అక్రమార్కులు ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించుకొని రోడ్డు నిర్మించుకున్న సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో ప్రధాన రహదారి కి అనుకోని వున్న రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 137 లో గెడ్డ ఉండేది, స్థానిక నివాసాలు నుండి వచ్చే డ్రైనేజీ,మురుగు నిరుతో కాలువ గా మారింది. కొన్ని ఏళ్ళు క్రితం పంచాయతీ అధికారులు ప్రధాన రహదారి కి కొంత భాగం వదిలి ప్రహారి గోడను పంచాయతీ నిధులు తో నిర్మించారు. ఇటీవల కాలంలో ఒక రియల్ అక్రమార్కుడు భూమి ని కొనుగోలు చేశారు. దీంతో భూమిలోకి వెళ్ళడానికి రహదారి లేదు. అయితే తమ భూమి అడ్డుగా వున్న ప్రహారి గోడ ను ధ్వంసం చేసి కూల్చడమేకాకా, మురుగు కాలువ ను కప్పేసి, వారి భూమి లోకి వెళ్లుటకు యదచ్చగా గ్రావెల్ తో చదును చేసి రహదారిని నియమించారు. బుధవారం పబ్లిక్ హాలిడే కావడం తో దర్జాగా మంగళవారం రాత్రి ఈ అక్రమనికి పాల్పడ్డారు అని చెప్పవచ్చు, ప్రధానంగా గ్రామంలో మురుగు నీరు ఈ కాలువ వైపు నుండే ప్రవాహం జరుగుతుంది. కాలువ కప్పేయడం తో మురుగు నీరు కూడా నిలిచిపోయే అవకాశం కూడా ఉంది. ఇదంతా జరుగుతున్నప్పుడుకి అక్రమార్కులు చెయ్యి తడపడంతో అధికారులు కూడా కళ్లుండి కబోధుల్లా నటిస్తున్నరనే అనే ఆరోపణలు కూడా లేకపోలేదు. గ్రామ ప్రజా ప్రతినిధులు కూడా అక్రమార్కులుకు వత్తాసు పలుకుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు పై ప్రతి రోజు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్న, పలు వార్త పత్రికల్లో, వార్త కథనాలు వెలువడుతున్న అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టు



వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమానికి పాల్పడిన వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.

# ముత్తంగి లో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి శ్రీకారం



తొలి అడుగు, పటాన్ చెరు : తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో గల క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నిధులు కేటాయించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న ముత్తంగి గ్రామ పరిధిలో క్రీడా ప్రాంగణం ఎంతో ప్రాధాన్యతమైనదిగా పేర్కొన్నారు. పచ్చదనంతో పాటు వివిధ రకాల క్రీడా కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, గడీల శ్రీకాంత్ గౌడ్, సిల్వరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# సోషలిజమే దేశానికి ప్రత్యామ్నాయం.

**- శేరిలింగంపల్లి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి రామకృష్ణ**

తొలిఅడుగు, శేరిలింగంపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వేడుకలు. శేరిలింగంపల్లి మండలం సిపిఐ కార్యాలయంలో శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కె.చందు యాదవ్ ఆద్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఈ సందర్భంగా సిపిఐ శేరిలింగంపల్లి కార్యదర్శి రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతదేశం సరిహద్దురేఖల్లో చైనా, నేపాల్ శ్రీలంక దేశాలలో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాలు ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు. భారతదేశంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయని పేదవాడు మరింత పేదవాడుగా, ధనికుడు మరింత ధనవంతుడిగా మారుతున్నారన్నారు. ఈ పరిస్థితిని నివారించి ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు సమ సమాజం రావాలంటే సోషలిజమే ప్రత్యామ్నాయమని ఉత్తమమైన పరిష్కార మార్గమన్నారు. ప్రజల చూపు సోషలిజం వైపు ఉందని కమ్యూనిస్టు పోరాటాల ద్వారా ఈ దేశంలో సోషలిజం సాధనయే ధ్యేయంగా ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా రాజీలేని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టులు అమరులయ్యారని సిద్ధాంతాలకు కట్టుబడి దేశం కోసం త్యాగాలు చేసిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అన్నారు. వారి ఆశయాల కోసం అలుపెరగకుండా పోరాడుతామన్నారు. దోపిడీ లేని సమాజం కావాలని పోరాడుతూ, ఇల్లు లేని పేదలకు ఇండ్ల కోసం భూమిలేని పేదలకు భూమి కోసం, కార్మికుల హక్కుల కోసం రైతు కూలీల సమస్యలపై దళిత, గిరిజన, మైనారిటీ బడుగు బలహీన వర్గాల కోసం ప్రజాస్వామ్యం కోసం ఈ దేశంలో విప్లవం జయప్రదం కోసం ఎర్ర జెండా నాయకత్వంలో పోరాటాలు అనేకంగా నిర్వహించామని గుర్తు చేశారు. ఎర్ర జెండాలే ఈ



దేశానికి ప్రత్యామ్నాయం సోషలిజమన్నారు. ఈ దేశానికి ప్రత్యామ్నాయమని వంద సంవత్సరాల వేడుకల సందర్భంగా మరింత ఉత్సాహంతో ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వలస వచ్చిన కార్మికులకు ఇంటి స్థలాల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి ఎన్నో బస్తీలను నెలకొల్పిన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందన్నారుమ శేరిలింగంపల్లి లో ఇప్పటికీ ఇల్లు లేని పేద కార్మికుల పక్షాన నిలబడి సొంతింటి కలకై ప్రతీ ఒక్కరికీ ఇల్లు దక్కాలని పోరాటాలు నిర్వహిస్తూనే ఉందన్నారు. ఇప్పటికి వారందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే వరకు పోరాటాలు ఆగవుని, రేషన్ కార్డులు విద్యార్థులకు ఉచిత విద్యా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్. వృద్ధులకు ఉద్యాప పింఛను, ఒంటరి మహిళకు పింఛను, బస్తీలా డెవలప్మెంట్ కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా.నాయకులు కే. వెంకటస్వామి, డిహెచ్పిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చందు యాదవ్. కే కాసి ప్రజానాట్యమండలికి కే సుధాకర్. జెట్టి శ్రీనివాస్. ఎస్ కొండలయ్య. కే శివకుమార్. కె.లక్ష్మి.టి నితీసి ధర్మ తేజ మల్లెల దేవేందర్ యాదవ్. ఎం అశోక్ దాసు, తదితరులు ఉన్నారు.

# టిఫిన్ సెంటర్ ప్రారంభించన దశరథ్ నాయక్

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 26 : కడ్తాల్ మండలం సాలార్ పూర్ గ్రామానికి చెందిన కనకాల రాకేష్ తలకొండపల్లి చౌరస్తాలో నూతనంగా ప్రారంభించిన టిఫిన్ సెంటర్ ను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపీటీసీ ప్రియరమేష్ నాయకులు బాబా జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# “అల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్‌లో న్యాయనిర్ణేతగా ఏ.వి రామారావు ఘనత”

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 26 : పరవాడ మండలం స్థానిక దేశపత్రునిపాలెం వాస్తవ్యులు ఉక్కు ఉద్యోగి ద్రోణరత్న అవార్డు గ్రహీత డాక్టర్ ఏవి రామరావు 30వ ఫెడరేషన్ కప్ పోటీలకు న్యాయనిర్ణేతగ వ్యవహరించనున్నారు అని ఎస్.ఎం.ఎస్1 విభాగ అధిపతి బాలకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అతనిని ఉక్కు నాయుకులు కె.ఎస్. ఎన్.రావు అప్పారావు,రమణమూర్తి,డి.ఎస్.రెడ్డి, సుబ్బయ్య లు అభినందించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం,రాయ్ పూర్ లో జరుగు పోటీలకు మన ఉక్కు ఉద్యోగి న్యాయనిర్ణేతగ వ్యవహరించడం ప్లాంట్ కి గర్వకారణమని చెపుతూ రామారావు ను దుశ్శశాలువా, జ్ఞాపిక తో తన విభాగ అధికారులు ఆచార్యులు, వేణుగోపాల్, కిషోర్, కుమార్ స్వామి,రాము లు ఘనంగా సత్కరించారు. ఈ ఘనత సాధించడం ప్లాంటులోనే మొదటిసారి అని తెలిపారు.




# ఎలె లక్ష్మమ్మ దశదినకర్మలో పాల్గొన్న పాత్రికేయులు, నాయకులు

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ డిసెంబర్ : 26 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్ తల్లి అనారోగ్యం కారణంగా గత వారం మరణించగా గురువారం ఎల్లంకి గ్రామంలో ఎలె లక్ష్మమ్మ దశదినకర్మకు పాత్రికేయులు మిత్రులు నాయకులు పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రావూఫ్, పల్సం రాజు ,చౌట వెంకటేష్, దంతూరి గోపి గౌడ్, పోలేపాక బిక్షపతి, గోలకొండ బాలరాజు, బాలగోని హనుమంతు, బిజెపిజిల్లా, మండల నాయకులు, ఎలె చంద్రశేఖర్ అభిమానులు పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడుతుంది

- మంత్రుల సూచన మేరకు తక్షణ సహాయం అందించా
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్



తొలి అడుగు, సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 26 : సిద్ధిపేటలోని మచ్చవానికుంటలో పడి మరణించిన బాలుడు శ్రీ తేజ్ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడుతుందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో గురువారం సాయంత్రం శ్రీ తేజ్ కుటుంబాన్ని పరామర్శించి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ 5000 రూపాయల తక్షణ సహాయం కింద ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ ... మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ దామోదర రాజనర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు సూచన మేరకు సహాయాన్ని అందించామని అన్నారు. శ్రీ తేజ కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్థానిక 14వ వార్డ్ కౌన్సిలర్ ఆలకుంట మహేందర్ సిద్ధిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయ్యాజుద్దీన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ది జనగామ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా ఏం ఏ కాలిద్‌లి - ప్రధాన కార్యదర్శిగా ఎన్ రాజశేఖర్,కోశాధికారిగా శ్రీశైలం

తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 26 : ది జనగామ లారీ ఓవర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎం.ఏ.కాలీద్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.రాజశేఖర్, కోశాధికారిగా శ్రీశైలం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ నూతన అధ్యక్షుడు ఎంఏ.కాలిద్ మాట్లాడుతూ లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేస్తుందన్నారు. గతంలో పేరుకుపోయిన అనేక సమస్యల పగిష్కారానికి సభ్యులు అందరి సహకారం తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా అసోసియేషన్ నుండి ఎలాంటి నిర్ణయాలు అయినా సభ్యులందరికీ సహకారంతోనే ముందుకు సాగుతానని అసోసియేషన్ నిబంధనకు లోబడి పని చేస్తానని అసోసియేషన్ అభివృద్ధి కోసం పని చేస్తానాని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జి.నరేందర్, ఎండీ.రఫీక్, ఎండీ.జహంగీర్, ఎండీ. అంజాద్, యూసుఫ్ ఖాన్, సతీష్, సంపత్ కుమార్, రషీద్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.




# చిన్నషేర్లు.. పెద్ద లాభాలు

న్యూఢిల్లీ,తొలిఅడుగు, : చిన్న షేర్లు పెద్ద లాభాలు పంచాయి. ప్రస్తుత సంవత్సరంలో దేశీయ ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టినవారికి అత్యధిక రాబడిని పంచాయి. దేశ ఆర్థిక వ్యవస్థపై నమ్మకం ఉండటంతో రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడి పెట్టుబడులు పెట్టడంతో సూచీలు రికార్డు స్థాయికి ఎగబాకాయి. బ్లూచిప్ సంస్థలతోపాటు చిన్న, చితక సంస్థల షేర్లు కదంతొక్కాయి. ఈ నెల 23 వరకు బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఏకంగా 12,144.15 పాయింట్లు లేదా 28.45 శాతం లాభపడింది. అలాగే మిడ్‌క్యాప్ ఇండెక్స్ కూడా 9,435.09 పాయింట్లు లేదా 25.61 శాతం ఎగబాకింది. కానీ, 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 6,299.91 పాయింట్లు లేదా 8.72 శాతం మాత్రమే పెరిగింది. ఈ నెల 12 ముగిసేనాటికి బీఎస్ఈ స్మాల్‌క్యాప్ చారిత్రక గరిష్ఠ స్థాయి 57,827.69కి చేరుకోగా, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 49,701.15కి చేరుకున్నది. ప్రాంతీయంగా ఉండే ఇన్వెస్టర్లు ఎక్కువశాతం చిన్న స్థాయి స్టాక్‌లను కొనుగోలు చేస్తుంటారు, అలాగే విదేశీ పెట్టుబడిదారులు బ్లూచిప్ సంస్థలు లేదా అతిపెద్ద సంస్థల్లో తమ పెట్టుబడులు పెడుతుంటారు. మిడ్‌క్యాప్ ఇండెక్స్ సరాసరి బ్లూచిప్ సంస్థల్లో ఐదోవంతుని, స్మాల్‌క్యాప్ సంస్థలు పదో వంతు కలిగివుండనున్నాయి. వచ్చే ఏడాదిలోనే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు ఇదే తరహాలో లాభాలు పంచే అవకాశాలున్నాయని దలాల్ స్ట్రీట్ వర్గాలు అంచనావేస్తున్నాయి.




# ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు పదిమంది విద్యార్థులు ఎంపిక




తొలి అడుగు, ధర్మారం, డిసెంబర్ 26: ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో చదువుతున్న పదిమంది విద్యార్థులు అథ్లెటిక్స్ ఫుట్ బాల్ హ్యాండ్ బాల్ సాఫ్ట్ బల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. అథెటిక్స్ విభాగంలో టీ. మనోజ్ఞ 200 మీటర్ ఆర్.పవిత్ర 3000 మీటర్ 1500 మీటర్ ఓ సౌజ్ఞశ్రీ ట్రియాత్లెట్ సి లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరు హనుమకొండలో ఈనెల 31 నుండి జనవరి 2 వరకు జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఫుట్ బాల్ లో బి. అశ్రిత జి. అశ్విత ఎం. వైష్ణవి హర్షిని రచన వీరు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ఆవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర పోటీలు రంగారెడ్డి జిల్లాలో హకింపేట స్పోర్ట్స్ స్కూల్లో ఈనెల 27 నుంచి 29 వరకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు హ్యాండ్ బాల్ విభాగంలో వైశాలి హనుమకొండలో ఈనెల 27 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుంది ఎంపిక సాఫ్ట్ బాల్ విభాగంలో బి. వైష్ణవి మెదక్ లో రాష్ట్ర పోటీలలో పాల్గొంటుంది అని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరు జిల్లా స్థాయి పోటీల్లో చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరచాలని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, ఎం. సంజీవరావు విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించడం జరిగింది.

# శ్రీనివాస్ యాదవ్ తండ్రి దశదిన కర్మ:


– మాజీ ఎమ్మెల్యే లు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 26 : తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ .శ్రీనివాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానోపాద్యాయులు జంగయ్య దశదిన కర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే లు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ షాదనగర్ మున్సిపల్ ఛైర్మెన్ నరేందర్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు దశరథ్ నాయక్,పత్యనాయక్, జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, సీనియర్ నాయకుడు దశరథ్ నాయక్ వివిధ మండలాల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచముఖి హనుమాన్ వార్షికోత్సవం

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 26 : సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గురువారం రోజున పంచముఖ హనుమాన్ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు పాలాభిషేకం నిర్వహించారు. గ్రామ ప్రజలకు భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు గుంటిపల్లి శ్రీనివాస్ , మెతుకు భాస్కర్ రెడ్డి, నాగుల గోపి, బాలకృష్ణ ,సదానందం , భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు చేస్తూ బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న రేవంత్ రెడ్డి!

– ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాము! – కాముని శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు



తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 26 : టిఆర్ఎస్ పార్టీ టార్గెట్గా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని అక్రమ అరెస్టులతోని భయపెడుతూ తెలంగాణను ఏలాలని చూస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు ఏర్పాటు చేసిన ప్రెస్ సమావేశంలో కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తూ బయపెట్టాలని చూస్తే బయపడేవాళ్ళు ఎవరు లేరని అన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని నిండ ముంచ్చడానికే రేవంత్ రెడ్డి దీక్ష భూనిండని ఇచ్చిన హామీలను ప్రతిపక్షాలు ప్రజలు అడగకుండా ఉండడానికే ఒకపక్క బీఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేస్తూ మరోపక్క హైడ్రా కూల్చివేతలతో ప్రజలను అదేవిదంగా సినిప్రముకులను బెదిరించడం ఇదంతా ఎవరికోసం చేస్తున్నట్లు ఏందుకోసం చేస్తున్నట్లు అని అన్నారు. రేవంత్ రెడ్డి ఆరాటమంతా తన కుటుంబం కోసమేనని తన స్వలాభం కోసమేనని తెలంగాణ ప్రజల కోసం ఏమాత్రం కాదని వారు అన్నారు బెదిరింపులకు పాల్పడుతూ అక్రమా అరెస్టులు చేస్తూ పాలన కొనసాగిస్తానంటే స్వతంత్ర భారతదేశంలో దీన్ని ఎవరు సహించరని అధికార ఏ ఒక్కరి స్వంతం కాదని గుర్తుచేస్తూ ఎర్రోళ్ల శ్రీనివాసుని తక్షణమే విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు అనాతి కాలంలో నీ పదవి ఊడడం ఖాయమని అందుకు మీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధంగా ఉన్నారని వారు ఏ దేవ చేశారు ఇట్టి కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, ఇట్టబోయిన శ్రీనివాస్, మహేష్, లింగం తదితరులు ఉన్నారు.

# అన్వర్ కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం

– అన్వర్ మృతి తీరని లోటు ఎల్ హెచ్ పిఎస్ ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 26 : కడ్తాల్ మండల కేంద్రంలో ఎండి అన్వర్ మృతి చెందడం జరిగింది. అన్వర్ మృతి పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సంతాపం ప్రకటించారు. ఆయన మృతి కడ్తాల్ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. అన్వర్ తో తనకున్న స్నేహ సంబంధాన్ని గుర్తు చేశారు. చిన్ననాటి నుండి తనతో రేషన్ డీలర్ నడిపేటప్పుడు తన సలహాలు సూచనలు తీసుకొని నడిపించే వాడినని ఆయన గుర్తు చేశారు. అన్వర్ లాంటి మిత్రుడి మృతినిజీర్ణించుకోలేకపోతున్నానని తెలిపారు. అన్వర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. అనంతరం అన్వర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ పాండు మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు మంగళపల్లి నరసింహా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రారంభమైన మెగా క్రీడా సంబరాలు



తొలి అడుగు, జీలుగుమిల్లి : మండలంలోని బర్రింకలపాడు గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో జనవరి 8వ తేదీన జరగనున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జన్మదినం సందర్భంగా నియోజకవర్గస్థాయి క్రడా సంబరాలు గురువారం ఎమ్మెల్యే బాలరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత కోడి పందాలు పేకాట ఇలాంటి జూద క్రీడల వైపు మరలకుండా ఈ క్రీడా సంబరాలు దోహదపడతాయన్నారు. మరో అతిధి కరాటం రాంబాబు మాట్లాడుతూ తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని అన్నారు. నియోజవర్గంలో స్టేడియం నిర్మాణానికి ఎమ్మెల్యే బాలరాజు కృషి చేయాలి అన్నారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి మాట్లాడుతూ క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతాయన్నారు. ఎమ్మెల్యే బాలరాజు తన జన్మదినం సందర్భంగా మెగా క్రీడ సంబరాలు ఏర్పాటు చేయడం హర్షనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి జిల్లాలో పల్లె పండగ కార్యక్రమం

– సంక్రాంతి కళ్ళ రోడ్డు నిర్మాణం



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 26: జిల్లాలో పల్లె పండగ కార్యక్రమం ద్వారా 983 సీసీ రోడ్ల నిర్మాణం సంక్రాంతి కల్లా రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని పురోగతులవన్న పనులు డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి కావాలని ఎమ్మెల్యే ఆదేశం, చింతలపూడి నియోజకవర్గంలో రెండు కోట్ల 50 లక్షల నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభం, జిల్లా కలెక్టర్ కె వేత్రి సెల్వి, శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ వెల్లడి, ఏలూరు జిల్లాలో పల్లె పండగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మొదట విడత 983 సీసీ రోడ్ల నిర్మాణానికి 92.02 కోట్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ కే వెట్రీ సెల్వి తెలిపారు. గురువారం చింతలపూడి నియోజకవర్గంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లకు జిల్లా కలెక్టర్ కే వెట్రి సెల్వి, స్థానిక శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కామ్రపుకోటలో 70 లక్షలతో, ఆసన్న గొడవలో 60 లక్షలు ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను కలెక్టర్ శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ రెండు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ జిల్లాలో 983 సీసీ రోడ్లు నిర్మాణానికి రూ 92.02 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిలో చింతలపూడి నియోజకవర్గానికి 187 రోడ్ల పనులు గాను 19.03 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు

పురాతలో ఉన్న పనులు డిసెంబర్ నెల ఆఖరి నాటికి పూర్తి చేసి అలా చర్యలు తీసుకొని ఉన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో రెండు కోట్ల 50 లక్షల నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రెండో విడతలో డ్రైనేజీని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు సమస్య లేకుండా పల్లె పల్లె కార్యక్రమం ద్వారా రోడ్డు నిర్మాణం కార్యక్రమం చేపట్టిందని సంక్రాంతి కి జిల్లాలో మంజూరు చేసిన సిసి రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. సంక్రాంతి కలర్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించేయమన్నారు.

చింతలపూడి నియోజకవర్గంలో పల్లె పండుగ ద్వారా మంజూరు చేసిన సిసి రోడ్లను పనులను త్వరిత గతిని పూర్తి చేయించిన శాసనసభ్యులకు అలాగే గ్రామ ప్రజాప్రతినిధులను కలెక్టర్ అభినందించారు.

అనంతరం ప్రారంభించిన సీసీ రోడ్డున నాణ్యతను కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు చింతలపూడి నియోజకవర్గ వెనకబడిన ప్రాంతమైనందున జిల్లా కలెక్టర్ స్వరవ చూపి రహదారి నిర్మాణానికి ఎక్కువ పనులు మంజూరు చేయించినందుకు కలెక్టర్ వారికి ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో మొదటి విడతగా మంజూరు అనే సిసి రోడ్లు నిర్మాణాన్ని సంక్రాంతి నాటికల్లా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మూడు వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు మంజూరు చేశారని వాటికి టెండర్లు పిలవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి 22 కోట్ల మంజూరు చేశారని అలాగే పార్లమెంటు సభ్యులు నిధుల నుండి ఒక కోటి రూపాయల సాంక్షన్ ద్వారా రోడ్ల నిర్మాణం చేపట్టగలగామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఉచిత దీపం పథకం కింద మూడు సిలిండర్లను అందజేస్తుందని పేర్కొన్నారు. 3000 పింఛన్లు వెయ్యి రూపాయలకు పెంచి 4000 సొమ్మును ఒకటో తారీఖున అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. హౌసింగ్ కి సంబంధించిన ప్రభుత్వం బి ఎల్ సి స్కీమ్ కింద ఎల్ల నిర్మాణానికి చర్యలు తీసుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి 2047 స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నారని చెప్పారు. ఈ కోటమ్మ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సంక్షేమ. ఫలాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నట్లు శాసనసభ్యులు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ పాలసి గూడెంలో 70 లక్షలు, ఎర్రగుంటపల్లిలో 30 లక్షలు, సీతానగరంలో 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చింతలపూడి మాజీ శాసనసభ్యులు గంట మురళి రామకృష్ణ, నూజివీడు సబ్ కలెక్టర్ బి స్మరణ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్టిఓ ఎంఈఈ రమణ, పంచాయతీరాజ్ ఎస్సీ రమణమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ త్రినాథ్ బాబు, తాసిల్దార్ జోసెఫ్, ఎంపీడీవోలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోసాల్లో బ్యాంకింగ్ ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో 18,461..వీటి విలువ రూ.21 వేల కోట్లు

ముంబై, తొలిఅడుగు,: బ్యాంకింగ్ మోసాలను అరికట్టడానికి కేంద్రం, రిజర్వు బ్యాంక్ చేసిన ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రిజర్వుబ్యాంక్ తాజాగా విడుదల చేసిన ఈ నివేదిక ఈ విషయాన్ని బట్టబయలు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో 18,461 బ్యాంకింగ్ మోసాలు జరిగాయని తెలిపింది. వీటి విలువ రూ.21,367 కోట్లని పేర్కొంది. క్రితం ఏడాది జరిగిన మోసాలతో పోలిస్తే భారీగా పెరగగా, అదే విలువ కూడా ఎనిమిది రెట్లు పెరిగిందని ఈ నివేదికలో వెల్లడించింది. బ్యాంకింగ్ రంగ పనితీరు, కమర్షియల్ బ్యాంకులతోపాటు కో-ఆపరేటివ్ బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థల పనితీరు ఆధారంగా సెంట్రల్ బ్యాంక్ 'ట్రెండ్ అండ్ ప్రొగ్రెస్ ఆఫ్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా 2023-24' పేరుతో గురువారం ప్రత్యేక నివేదికను విడుదల చేసింది. ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో 18,461 బ్యాంకింగ్ మోసా లు జరిగాయి. వీటి విలువ రూ.21,367 కోట్లు. క్రితం ఏడాది రూ. 2,623 కోట్ల విలువైన 14,480 బ్యాంకింగ్ మోసాలు జరిగాయి. బ్యాంకింగ్ మోసాలు ఆర్థిక వ్యవస్థకు, నిర్వహణ, వ్యాపార రిస్క్, ఆర్థిక స్థిరత్వ చిక్కులతో అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ మోసాలు దశాబ్ద కనిష్ఠ స్థాయికి, వీటి విలువ కూడా 16 ఏండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయాని వెల్లడించింది. ఈ మోసాల్లో అత్యధికంగా ఇంటర్నెట్, కార్డ్ మోసాల వాటా 44.7 శాతంగా ఉన్నదని, మొత్తం విలువలో వీటి వాటా 85.3 శాతంగా ఉన్నదని పేర్కొంది.

ప్రైవేట్ బ్యాంకుల్లోనే అధికం..

ప్రభుత్వరంగ బ్యాంకులతో పోలిస్తే ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో అత్యధికంగా మోసాలు జరిగాయని రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మోసాల్లో ప్రైవేట్ రంగ బ్యాంకుల వాటా 67.1 శాతంగా నమోదైంది. కానీ, విలువ పరంగా చూస్తే ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కార్డ్, ఇంటర్నెట్ మోసాలు అధికంగా జరగడంతో వీటి విలువ అధికంగా ఉన్నది. అలాగే గతేడాది ప్రైవేట్, ప్రభుత్వరంగ బ్యాంకులపై రూ.86.1 కోట్ల మేర జరిమానా విధించారు. డిజిటల్ మోసాల్లో అనేక కేసులు కస్టమర్లపై సోషల్ ఇంజనీరింగ్ దాడుల ఫలితంగా ఉన్నప్పటికీ, అటువంటి మోసాలకు పాల్పడేందుకు మ్యూల్ బ్యాంక్ ఖాతాలను ఉపయోగించడం కూడా వేగంగా పెరుగుతున్నది.

పెరిగిన బ్యాంకుల లాభాలు

బ్యాంకుల లాభాలు మరింత పెరిగాయి. వరుసగా ఆరో ఏడాది 2023-24లోనూ బ్యాంకుల నిరర్థక ఆస్తుల విలువ 13 ఏండ్ల కనిష్ఠ స్థాయి 2.7 శాతానికి పడిపోవడంతో లాభాలు అంతకంతకు పెరిగాయని ఆర్బీఐ వెల్లడించింది. ఆర్థిక మూలాలు ధృడంగా ఉండటంతోపాటు బ్యాంకుల పనితీరు మెరుగుపడటం ఇందుకు కారణమని విశ్లేషించింది. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల నిరర్థక ఆస్తుల విలువ 32.8 శాతం ఎగబాకి రూ.3,49,6034 కోట్లకు చేరుకున్నాయి. మార్చి 2024 నాటికి దేశవ్యాప్తంగా 12 ప్రభుత్వరంగ బ్యాంకులు ఉండగా, 21 ప్రైవేట్ బ్యాంకులు, 45 విదేశీ బ్యాంకులు, 12 ఎస్ఎఫ్బీలు, ఆరు పీబీలు, 43 ఆర్ఆర్బీలు, రెండు ఎల్ఏబీలు ఉన్నాయి.



# పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదు. కానీ, అలా ఉండటం చాలా ఇష్టం

తొలిఅడుగు, సినిమా : కోలీవుడ్ స్టార్ హీరోయిన్ శృతి హాసన్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. లోకనాయకుడు కమల్ హాసన్ కూతురుగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నటించి, తనకంటూ ఓప్రత్యేక పాపులారిటీని సంపాదించుకుంది. ఈ అమ్మడు కేవలం నటి మాత్రమే కాదు.. సింగర్‌గా కూడా మంచి గుర్తింపు ఉంది. స్టార్ హీరోయిన్‌గా ఎక్కువ కాలం కొనసాగుతుందనుకున్న శృతి హాసన్ పర్సనల్ లైఫ్ మాత్రం గాడి తప్పింది. ఆమె తన వ్యక్తి గత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కుంటుంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న సమయంలోనే మైఖేల్ కొసలే అనే వ్యక్తితో శ్రుతి హాసన్ డేటింగ్ చేసింది. పెళ్లికి ముందే ఇద్దరు కలిసి ఒకే ఇంట్లో కాపురం కూడా పెట్టారు. కొన్నాళ్లు వీరి రిలేషన్ బాగానే సాగిన 2019లో తెరపడింది. విభేదాలు తలెత్తడంతో మైఖేల్ కొసలేకు శ్రుతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. ఆ తరువాత ముంబైకి చెందిన డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో శ్రుతి మరోసారి ప్రేమలో పడింది. ఈ అబ్బాయితో రెండేళ్లు డేటింగ్ నడిపిన శ్రుతి ఇటీవలే అతనికి కూడా బ్రేకప్ చెప్పింది. "ఎద అందాలతో మత్తెక్కిస్తున్న శృతి హాసన్.. సోషల్ మీడియా షేక్ అంతే.." ప్రతి విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తే శృతిహాసన్ ఈ విషయాన్ని కూడా ఇన్ డైరెక్టుగా తన తన అభిమానులకు చెప్పేసింది. వీరిద్దరి మధ్య ఏం జరిగిందో మాత్రం తెలియరాకుంది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన డేటింగ్ సమయంలో తన కోపార్టనర్ వ్యవహరించిన తీరు గురించి కామెంట్స్ చేస్తూ వార్తల్లో నిలిచింది. తానే ఎప్పుడు బిల్ పేమెంట్ చేసేదాన్ని నా దగ్గర డబ్బులు ఉంటాయనీ, కట్టమని ఆర్డర్ వేసేవారు అంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్ చేసింది. మొదట్లో ఎవరు అడిగిన తాను బిల్ కట్టే దాని .. కానీ, బిల్ పేమెంట్ చేయడం కూడా ఎదుటివారిపై ఉన్న ప్రేమను చూపిస్తుందని, తన అనుకునేదాన్ని కానీ అడ్వాంటేజ్ గా తీసుకుని తనని ఆడుకునేవారని షాకింగ్ కామెంట్స్ చేసింది. %ూశీషవతీవస దీఎ% ఇదిలా ఉంటే తాజాగా శృతిహాసన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. పెళ్లి గురించి ప్రశ్నించగా వివాహ బంధం పై తన నిర్ణయాన్ని వెల్లడించింది. తనకు ప్రస్తుతం మ్యారేజ్ చేసుకోవడం ఇష్టం లేదని, ఆ నిర్ణయం తీసుకోవడానికి కారణమేంటో కూడా తెలియజేస్తూ ఓ క్లారిటీ ఇచ్చింది. జీవితం అనేది ఎప్పుడూ ఒకేలాగా ఉండదని ఊహించని మార్పులు చోటు చేసుకుంటాయి. అయితే.. తాను ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా పెళ్లి చేసుకోవద్దని భావిస్తున్నానని, కానీ ఎప్పటికీ ఇలానే ఉంటుందని తాను కచ్చితంగా చెప్పలేనని అన్నారు. కానీ, ప్రస్తుతానికి మాత్రం పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని, భవిష్యత్తులో ఎవరైనా తన మనసుకు దగ్గర అయితే .. తప్పకుండా పెళ్లి చేసుకుంటానని, తాను రిలేషన్ లో ఉండడానికి ఎక్కువగా ఇష్టపడతానని చెప్పుకొచ్చింది. ప్రేమ పెళ్లి అనేది తన వ్యక్తిగతమని, స్నేహితులు, బంధువులు ఎంతోమంది పెళ్లి తర్వాత చాలా సంతోషంగా ఉన్నారంటూ పెళ్లి పై క్లారిటీ ఇచ్చింది శృతి హాసన్.



## యూఐ సినిమాతో యూత్ క్రష్‌గా మారిన రీష్మా..

తొలిఅడుగు, సినిమా :కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర చాలా కాలం తర్వాత అడియన్స్ ముందుకు వచ్చారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన యూఐ ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతుంది. ఇందులో రీష్మా కథానాయికగా నటించి మెప్పించింది. కన్నడ బ్యూటీ రీష్మా నానయ గురించి ఆసక్తికర విషయాలు తెలుసుకోండి.. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర నటించిన యూఐ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో యూత్ క్రష్ గా మారింది రీష్మా నానయ్య. ఇప్పుడు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి గూగుల్ సెర్చ్ చేస్తున్నారు నెటిజన్స్. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి. రీష్మా నానయ్య.. యూఐ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ అమ్మడు వయసు తెలిసి షాకవుతున్నారు నెటిజన్స్. ఇప్పుడిప్పుడే సినీ పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకుంటున్న రీష్మా 28 ఏప్రిల్ 2001న జన్మించింది. అవును.. ఈ అందమైన అమ్మాయి పిల్ల. ప్రస్తుతం ఈ బ్యూటీ వయసు కేవలం 23 ఏళ్లు మాత్రమే. 17 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రీష్మా అనేక చిత్రాల్లో నటించింది. కానీ ఇప్పుడు ఉపేంద్ర నటించిన యూఐ సినిమాతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం రీష్మా పేరు సోషల్ మీడియో తెగ మారుమోగుతుంది. ఈ బ్యూటీని పుష్ప 2లో కిస్సిక్ ఫేమ్ శ్రీలీలతో పోలుస్తున్నారు నెటిజన్స్.



## వెంకీ సంక్రాంతి పాట



తొలిఅడుగు, సినిమా :అగ్ర హీరో వెంకటేష్ నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో సంక్రాంతి స్పెషల్ సాంగ్‌కు వెంకటేష్ గాత్రాన్ని అందించారు. గతంలో 'గురు' సినిమాలో ఆయన పాడిన 'జింగిడి జింగిడి..' పాటకు చక్కటి ఆదరణ లభించింది. ఈ నేపథ్యంలో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కోసం ఆయన మరోమారు గొంతు సవరించారు. గురువారం 'బిహైండ్ వీడియో' పేరుతో ఈ పాట తాలూకు విశేషాలను పంచుకున్నారు. ఈ పాటను తానే పాడతానని వెంకటేష్ ఆసక్తిని వ్యక్తం చేశారని, సినిమాలో ఈ పాట హైలైట్‌గా నిలుస్తుందని, ప్రస్తుతం ఈ ఫెస్టివల్ సాంగ్ చిత్రీకరణ జరుగుతున్నదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో వెంకటేష్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఈ సినిమాలో ఐశ్వర్యరాజేష్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. భీమ్స్‌సిసిరోలియో సంగీతాన్నందించారు.

## దూరదర్శిని.. కలిపింది ఇద్దరిని..

తొలిఅడుగు, సినిమా :1990 నేపథ్యంలో సాగే పీరియాడిక్ ప్రేమకథ 'దూరదర్శిని'. 'కలిపింది ఇద్దరిని' అనేది ఉపశీర్షిక. సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్నారు. కార్తికేయ కొమ్మి దర్శకుడు. బి.సాయిప్రతాప్‌రెడ్డి, జయశంకర్‌రెడ్డి నిర్మాతలు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ఈ సినిమా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌కి ఆర్పీ పట్నాయక్ శుభాకాంక్షలు అందించారు. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఓన్ చేసుకులా ఈ ప్రేమకథ ఉంటుందని, హీరో సువిక్షిత్ బొజ్జ తెలిపారు. ఇంకా కథానాయిక గీతిక రతన్, నటుడు జెమిని సురేశ్ కూడా మాట్లాడారు. లావణ్యరెడ్డి, కిట్టయ్య తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఆనంద్ గుర్రాన.



# సెమీస్‌కు బెంగాల్



హైదరాబాద్, తొలిఅడుగు, : ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ టోర్నీ సంతోష్ ట్రోఫీలో పశ్చిమ బెంగాల్ జట్టు సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. బుధవారం హైదరాబాద్‌లోని డెక్కన్ ఏరీనా వేదికగా జరిగిన మ్యాచ్‌లో బెంగాల్.. 3-1తో ఒడిషాను ఓడించింది. ఈ టోర్నీలో బెంగాల్ సెమీస్‌కు చేరడం ఇది 52వ సారి కావడం విశేషం. ఒడిషా తరపున రాకేశ్ ఓరమ్ 25వ నిమిషంలో తొలి గోల్ చేసి ఆ జట్టును ఆధిక్యంలోకి తీసుకొచ్చినా ఆ తర్వాత బెంగాల్ పుంజుకుంది. రాబొ హన్స్‌డ రెండు గోల్స్ చేయగా సబ్‌స్టిట్యూట్ మనొటొస్ మాఝి ఒక గోల్ చేశాడు.

# పాక్ 211 ఆలౌట్



తొలిఅడుగు, సెంచూరియన్: స్వదేశంలో పాకిస్థాన్‌తో ఆడుతున్న తొలి టెస్టు మొదటి రోజే మ్యాచ్‌పై దక్షిణాఫ్రికా పట్టు సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ప్రత్యర్థికి బ్యాటింగ్ అప్పగించిన సఫారీలు.. తొలి ఇన్నింగ్స్‌లో పాక్‌ను 211 పరుగులకే కుప్పకూల్చారు. డేన్ పీటర్సన్ (5/61) ఐదు వికెట్లతో చెలరేగగా కార్బిన్ బోష్ (4/63) పాక్ బ్యాటర్ల ఆట కట్టించారు. కమ్రన్ గులామ్ (54) టాప్ స్కోరర్. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన సౌతాఫ్రికా మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 22 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసింది

# సెమీఫైనల్లో యూపీ, పాట్నా



తొలిఅడుగు, పూణె: ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) తాజా ఎడిషన్‌లో యూపీ యోధాస్, పాట్నా పైరేట్స్ సెమీస్‌కు అర్హత సాధించాయి. బుధవారం పూణెలోని శ్రీ శివ్ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన తొలి ఎలిమినేటర్‌లో యూపీ.. 46-18తో జైపూర్ పింక్ పాంథర్స్‌పై జయభేరి మోగించింది. యూపీ తరపున రైడర్ భవానీ రాజ్‌పుత్ ఏకంగా 12 పాయింట్లతో మెరిశాడు. రెండో ఎలిమినేటర్‌లో పాట్నా.. 31-23తో యూ ముంబాపై గెలిచింది. పాట్నా నుంచి అయన్ 10 పాయింట్లు సాధించగా దేవాంక్ 6 పాయింట్లతో రాణించాడు. గురువారం జరుగబోయే తొలి సెమీస్‌లో యూపీ.. హర్యానా స్టీలర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుండగా రెండో సెమీస్‌లో దబాంగ్ ఢిల్లీ.. పాట్నా పైరేట్స్‌ను ఢీకొననుంది.

## కొన్‌స్టాస్‌ను భుజంతో ఢీకొట్టిన ఘటనలో..




తొలిఅడుగు,మెల్‌బోర్న్: మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగవ టెస్టులో.. యువ బ్యాటర్ సామ్ కొన్‌స్టాస్‌ను ..కోహ్లీ భుజంతో ఢీకొట్టాడు. క్రీజ్‌పై ఎదురెదురుగా నడుస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. ఆ ఘటన పట్ల ఐసీసీ చర్యలు తీసుకున్నది. కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ పదవ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. పిచ్‌పై ఎదురెదురుగా వెళ్తున్న సమయంలో.. కొన్‌స్టాస్ భుజాన్ని కోహ్లీ తాకాడు. ఆ తర్వాత ఇద్దరూ ఒకర్ని ఒకరు తిరిగి చూసుకున్నారు. కొన్ని మాటలు అనుకున్నారు. మరో బ్యాటర్ ఖవాజా వచ్చి ఆ గొడవను కూల్ చేసే ప్రయత్నం చేశాడు. ఇద్దరు ప్లేయర్లతో చర్చించిన ఆన్‌ఫీల్డ్ అంపైర్లు.. కోహ్లీపై లెవల్ 1 అభియోగాన్ని నమోదు చేశారు. ఆ నేరం కింద అతనికి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించారు. కోహ్లీకి ఒక మ్యాచ్ నిషేధం విధించే అవకాశాలు ఉన్నట్లు తొలుత కొందరు మాజీ క్రికెటర్లు అంచనా వేశారు. లెవల్ 2 నేరం అయితే కోహ్లీ నాలుగు పాయింట్లు కోల్పోయేవాడు. దాని వల్ల అతను ఓ టెస్టు మ్యాచ్‌ను దూరం అయ్యే అవకాశాలు ఉండేవి. క్రికెట్‌లో ఎటువంటి భౌతికపరమైన దాడి .. ఐసీసీ నియమావళిని ఉల్లంఘించినట్లు అవుతుంది.

కోహ్లీ భుజం తాకిన ఘటనపై కొన్‌స్టాస్ స్పందించాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత మాట్లాడుతూ.. అతనేమీ కావాలని భుజాన్ని ఢీకొట్టలేదన్నాడు. అకస్మాత్తుగా కోహ్లీ తనవైపు దూసుకొచ్చాడని, క్రికెట్‌లో ఇదంతా జరుగుతుందన్నాడు. ఇద్దరమూ భావోద్వేగానికి లోనైట్లు చెప్పాడు. ఈ ఘటన జరిగిన సమయంలో కొన్‌స్టాస్ 27 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో అతను బుమ్రా బౌలింగ్‌లో రెండు ఫోర్లు, ఓ సిక్సర్ కొట్టాడు.

## తెలంగాణ స్టేట్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ షురూ

హైదరాబాద్, తొలిఅడుగు,: తెలంగాణ స్టేట్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఎనిమిదో ఎడిషన్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. నగరంలోని హుస్సేన్ సాగర్ వేదికగా జరుగుతున్న ఈ పోటీలలో రాష్ట్రంలోని 15 జిల్లాల నుంచి 131 మంది క్రీడాకారులు ఆరు విభాగాల్లో పోటీపడనున్నారు. తొలిరోజు ప్రతికూల వాతావరణంలోనూ సాగర్ జలాల్లో సెయిలర్లు రంగురంగుల బోట్లలో ట్రెయినింగ్, ప్రాక్టీస్‌తో సందడి చేశారు. దేశంలోనే అతిపెద్ద చాంపియన్‌షిప్‌లలో ఒకటైన ఈ టోర్నీలో తెలంగాణ గడిచిన పదేండ్లలో 60 మందికి పైగా జాతీయ చాంపియన్లు, 275 పతకాలతో ముందంజలో ఉంది. ఈ సందర్భంగా తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షుడు సుహేమ్ షేక్ మాట్లాడుతూ.. 'ఈసారి 29ఈఆర్ స్కిఫ్, 420 డబుల్ హ్యాండర్స్ విభాగాలను జోడించడంతో అన్ని కేటగిరీల్లో రికార్డు ఎంట్రీలు నమోదయ్యాయి. తెలంగాణలో ప్రతిభావంతులను గుర్తించి తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం. చైనాలో జరిగే 2026 ఆసియా క్రీడలు, లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌పై దృష్టి సారించాం' అని అన్నారు.

